కర్నూలు । నంద్యాల

వార్త

31 జనవరి , 2024 బుధవారం పేజీలు 4


# నంద్యాల గడ్డ అభివృద్ధికి.. అడ్డా...!

**- ఎన్నికల సమయంలోనే తెదేపా నాయకులకు మైనార్టీలు గుర్తుకు వస్తారు**

**- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి**



**నంద్యాల క్రైం, జనవరి 30, ప్రభాతవార్త:** నంద్యాల గడ్డ అభివృద్ధికి అడ్డాగా మారిందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాలలోని ఓల్డ్‌టౌన్ పరిధిలోని 2,3,4,5,6 వార్డుల్లో రూ.2.25కోట్లతో చేపట్టిన సీసీరోడ్లు, త్రాగునీటి పైప్‌లైన్‌ను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, పురపాలక అధ్యక్షురాలు మాబున్నీసాతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్‌టౌన్‌లోని అన్ని వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురుగుకాల్వలు, కల్వర్టులతో పాటు పలు అభివృది పనులు చేపట్టామని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే తెదేపా నాయకులకు ముస్లిం మైనార్టీలు గుర్తుకు వస్తారని అభివృద్ధి చేసేందుకు మాత్రం గుర్తుకు రారని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం బూటకపు మాటలతో మభ్యపెట్టే తెదేపా నాయకుల మాటలతో మోసపోవద్దని గతంలో హామీలు గుప్పించి ఓట్లు దండుకున్నారే తప్ప ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. కేవలం ముస్లిం ఓట్లను దండుకోవడానికి దుష్ప్రచారాలు చేస్తున్నారని తాము ఏనాడు ఎవ్వరిని ఇబ్బంది పెట్టలేదన్నారు. రానున్న ఎన్నికల్లో నంద్యాల ప్రజలు మరొకసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పాంషావలి, ఏపీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ కలాంబాషా, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, కౌన్సిలర్లు ఆరీఫ్ నాయక్, సమ్మద్, సాధిక్, బాషీద్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయి మా చంద్రబాబు స్థాయికి..

# తగ్గ మాటలు మాట్లాడు..!

**- 20ఏళ్ల క్రితం నువ్వు ఎలా ఉన్నావో, ఇప్పుడు ఎంతకు ఎదిగావో మొత్తం నీ జాతకం నా చేతిలో ఉంది..!**

**- ఎమ్మెల్యే సాయిపై మాజీ ఎమ్మెల్యే ఫైర్..!**

సాయి మా అధినాయకుడు స్థాయికి తగ్గ మాటలు మాట్లాడు.. మా అధినాయకుడు చంద్రబాబుపై నోరు పారేసుకుంటే మా వానరసైన్య ధాటికి తట్టుకోలేవు అంటూ ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపై తెదేపా ఆదోని ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు మీనాక్షి నాయుడు నిప్పులు చెరిగారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి మాట్లాడుతూ 16నెలలు జగన్ జైలులో ఉంటే ఆనాడు రాష్ట్రంలో ఒక్క ధర్నా అయినా జరిగిందా.. 53రోజులు బాబును అక్రమంగా అరెస్టు చేసినందుకు ఊరు, వాడ, రాష్ట్రం,పక్కరాష్ట్రం,ప్రపంచంలో ఉన్న తెలుగుతమ్ముళ్లు అంత రగిలిపోయారు. అది మా అధినేత చంద్రబాబు స్థాయి..! *ఆదోని, ప్రభాతవార్త :*



**ఆదోని,జనవరి 30,ప్రభాతవార్త** పత్తికొండ సభలో మా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జిల్లా వైకాపా నాయకులపై చేసిన వ్యాఖ్యలు అక్షరసత్యం. ఇక ఆదోని విషయానికొస్తే క్రికెట్ బెట్టింగ్‌పై,సెటిల్‌మెంట్లు దందాలపై చేసినటువంటి వ్యాఖ్యలు ఆదోని జగమెరిగిన సత్యం కాదా..తప్పులన్నీ నువ్వు..మీ కుటుంబ సభ్యులు..మీ అనుచరులు చేసి నేడు మా చంద్రబాబుకు బుద్దిలేదంటావా..ఏం తమాషాగా ఉందా..మా అధినాయకుడి హోదా ఏంటి..నీ స్థాయి ఏంటి సాయి..ఏంటీ ఆధారాలు కావాలా..క్రికెట్ బెట్టింగ్‌లో మీ అనుచరులు మొత్తం దొరికితే 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీరామ్‌ని రాత్రికి రాత్రి బదిలీ చేయించింది ఎవరు నువ్వు కాదా..అన్నారు.

2లో

# హెచ్ కైరవాడి సచివాలయంపై.. ఏసీబీ దాడులు..!

- వీఆర్వో, వీఆర్ఏ(తలారి)పై కేసు నమోదు
- అడంగల్, పాసుపుస్తకాలు ఇప్పించేందుకు రూ.10వేలు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన హెచ్ కైరవాడి రైతులు



**గోనెగండ్ల జనవరి 30 ప్రభాతవార్త** గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామ సచివాలయం పై మంగళ వారం సాయంత్రం ఏసీబీ అధికారులు పథకం ప్రకారం దాడులు చేశారు. ఈ దాడులలో హెచ్ కైరవాడి సచివాలయ వీఆర్వో బోయ రామకృష్ణ,వీఆర్ఏ(తలారి) మల్లేష్‌లు రైతులతో లంఛంగా డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టు బడ్డారు.రామకృష్ణ,మల్లేష్‌పై ఏసీబీ అధికారులు తీసుకువచ్చి ద్రావణంను చల్లడంతో తీసుకున్న నోట్లు రంగు మరింది.దీంతో రామకృష్ణ,మల్లేష్‌లు లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు ధృవీకరించారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి విలేకరులతో మాట్లడుతూ హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన బోయ నల్లబోతుల రంగస్వామి,బోయ హనుమంతు,బోయ శివశర్మ,బోయ విష్ణు,బోయ మహేష్‌లకు సర్వే నెంబరు 239/2, 240-5, 242లో 9.45 ఎకరాల పొలం ఉంది. ఈ పొలం వారికి వారసత్వం గా వచ్చింది.అయితే వారి పొలంను విభాగాలు చేసి అడంగల్ ఎక్కించి,పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేందకు గాను వీఆర్వో రామకృష్ణ వారి దగ్గర నుంచి రూ.10వేలు లంచంగా డిమాండ్ చేశారు.దీంతో మా ఆస్థిని మాకు ఇవ్వడానికి ఎందకు లంచం ఇవ్వాలని తలచిన బోయ హనుమంతు, బోయ రంగస్వామిలు కర్నూలు లోని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు, రైతులు ఏసీబీ అధికారులు పన్నిన పథకం ప్రకారం మంగళవారం సాయంత్రం 5.30గంటలకు రామకృష్ణకు డబ్బులు ఇవ్వడానికి వెళ్లగా తలారి మలేష్ ద్వార రూ.10వేలు రామకృష్ణ తీసుకుం టుండగా ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి సీఐ తేజేశ్వరావు,వంశానాథ్‌లు పట్టుకున్నాట్లు తెలిపారు.వీఆర్వో రామకృష్ణ తలారి మల్లేష్‌పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. అధికారులు పనులకు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే 14400 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# సుప్రీంకోర్టు తీర్పు జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు - మాజీ ఎమ్మెల్యే బీసీ

**- ప్రభుత్వ వైఫల్యాలలను ఎత్తిచూపిస్తున్న చంద్రబాబు నాయుడు**

**- తెలుగుదేశం పార్టీకి 5కోట్ల ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు**



**బనగానపల్లెరూరల్,జనవరి30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కారా ్యలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మంగళవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది.అలాగే చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిందన్నారు.చంద్రబాబు నాయుడిని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్న ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక చెంపపెట్టు అన్నారు.అధికార గర్వంతో జగన్‌రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైందన్నారు. సుప్రీంకోర్టు చేసిన వా ్యఖ్యలకు ఇప్పటికైనా జగన్‌రెడ్డి, వైకాపా నాయకులు సిగ్గు పడాలన్నారు.ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందన్నారు.అదే విధంగా నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చుకాని చివరకు ఖచ్చితంగా నిజమే గెలుస్తుందని జగన్‌రెడ్డి ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు.అక్రమ కేసులు పెట్టి ఈ వైకాపా నాయకులు వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ ధ్వజమెత్తారు.జగన్‌రెడ్డి ప్రభుత ్వ వైఫల్యాలను నారా చంద్రబాబు నాయుడు రా కదలిరా కార్యక్రమం ద్వారా ఎత్తి చూపిస్తున్నారని నెల రోజులపాటు అవిశ్రాంతిగా జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పోరాట యోధుడు చంద్రబాబు నాయుడన్నారు.చంద్రబాబు సభలకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తే తేదేపాకు ప్రజల మద్దతు ఎలా ఉందో వారికి అర్థమవుతుందన్నారు.తెలుగుదేశం పార్టీకి 5కోట్ల ప్రజలే స్టార్ క్యాంపెయినర్లని మాజీ ఎమ్మెల్యే బీసీ మరోసారి గుర్తు చేశారు.

## ఆళ్లగడ్డలో భూమా కుటుంబ..

# రాజకీయ వారసున్ని నేనే...

**- భూమా కిశోర్‌రెడ్డి**

**ఆళ్లగడ్డ, జనవరి 30, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా బరిలో ఉంటానని బిజెపి ఇంచార్జ్ భూమా కిశోర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం తమ స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ తన పోటీకి భూమా కుటుంబ సభ ్యలు, బంధువులందరు తనకే మద్దతు తెలిపారన్నారు. ఫిబ్రవరి 7, 9 తేదిల నుండి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహిస్తామన్నారు. మద్దూరు అఖీలప్రియ, భార్గవ్‌రామ్ నాయుడుతో తనకు సంబంధం లేదని భూమా కుటుంబం నుండి నేనే పోటీచేస్తున్నానని ప్రకటించారు. భూమా కుటుంబం అంటే తామేనని మద్దూరు అఖీల ప్రియ కాదని ప్రజలు గుర్తించాలన్నారు. మద్దూరు అఖీల ప్రియ చేసిన ఘోరాలు అందరికి తెలుసని అందుకే ఆమెను మా ఫ్యామిలి పక్కనపెట్టారన్నారు. ఆళ్లగడ్డకు పొత్తులో భాగంగా బిజెపి అదిస్టానం నాకు ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీచేస్తా కానీ మాజీ మంత్రి అఖీల ప్రియకు ఎట్టిపరిస్థితుల్లో మద్దతు ఇచ్చేది లేదన్నారు. స్వర్గీయ భూమా నాగిరెడ్డి పుట్టిన రోజు జనవరి 8 అయితే 9వ తేది అని బహిరంగసభలో చంద్రబాబు నాయుడుతో అపద్దాలు అడించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా భూమా కుటుంబం అంతా కిశోర్‌తోనే ఉంటామని అఖీలకి మద్దతు ఇచ్చేది లేదని భూమా కుటుంబ సభ్యులు ప్రకటించారు. అఖీల ప్రియ భూమా కుటుంబానికి చెందినది కాదు తన భర్త మద్దూరు కుటుంబానికి చెందినదని స్వర్గీయ భూమా నాగిరెడ్డి స్వయాన సోదరి అయిన శ్రీదేవి మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈసమావేశంలో మాజీ మిల్క్‌డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మహేశ్వరమ్మ, వీరభద్రారెడ్డి, అంబటి మహేశ్వర్‌రెడ్డి, నాగిరెడ్డిపల్లి శంకర్‌రెడ్డి, అన్నెం ఓబుల్‌రెడ్డి, ఉశేన్‌రెడ్డి పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యం..

# ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం..!

**- మంత్రి ఆర్‌కే రోజా**



**ఆళ్లగడ్డ, జనవరి 30, ప్రభాతవార్తః** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని సాంస్కృతిక, క్రీడలశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. ఆళ్లగడ్డలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంను మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఇండోర్ స్టేడియం ప్రారంభించడం చాల ఆనందంగా ఉందన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు క్రీడలను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర రాష్ర ంలోని సచివాలయాల్లో నిర్వహించామన్నారు. జాతీయ అంతర్జాతీయస్థాయికి కూడ క్రీడాకారులు రాణించవచ్చన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మీ ఇంటికే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారన్నారు. గంగుల కుటుంబం ఈప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని వారిని మీరు ఆదరించాలని కోరారు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి సంక్రాంతి పండుగకు డు డు బసవన్నలు వస్తున్నట్లు ప్రతిపక్షాల వారు వస్తున్నారని వారు ఏమిచేస్తారో ఏవరికి చెప్పరని ప్రజలు వారిని తరిమికొట్టాలని సూచించారు. 2014లో చంద్రబాబు గెలువడంతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని బాబు పాలనలో స్కీములు లేవుకానీ స్కామ్‌లు ఉన్నాయని చంద్రబాబు జైలుకు వెళ్ళడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబంగా భావించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ 30 సంవత ్సరాల పాలన కోసం మరలా అధికారంలోకి వచ్చేలా ప్రజలు దీవించాలన్నారు. అనంతరం శాప్ చైర్మన్, రాష్ట్ర వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ ఎమె ్మల్యే గంగుల నాని దగ్గర ఎంతో ప్రేమ నాకు దొరికిందని ఇండోర్ స్టేడియం పూర్తి అయ్యేవరకు నిద్రలేని రాత్రులు నాకు చూపించారన్నారు. పట్టుబడి ఇండోర్ స్టేడియాన్ని రెండు నెలల్లో పూర్తిచేశారన్నారు. మంచి ఫెనిఫెస్టోతో ముఖ్యమంత్రి జగన్ మన ముందుకు వస్తారని మంచిచేసిన వారికి ఓటువేయాలని ఆయన తెలిపారు. అనంతరం జలవనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, శాసన సభ్యులు గంగుల బిజేంద్రారెడ్డిలు మాట్లాడారు.అనంతరం ఆడుదాం ఆం ధ్ర క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈకార్యక్రమంలో అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రెండోపంటకు సాగునీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం

**- గత నాలుగు సంవత్సరాలుగా రబీకి సాగునీరు ఊసేలేదు**

**- 3 టిఎంసిలు ఉన్నప్పుడే పంటలకు సాగునీరు విడుదల చేశాం**

**- సొంత స్వలాభం కోసమే తెలుగుగంగ లైనింగ్ పనులు : మాజీ ఎమ్మెల్యే బుడ్డా**



**బండిఆత్మకూరు, జనవరి 30, ప్రభాతవార్తః** వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తెలుగుగంగా కాల్వ కింద గత నాలుగు సంవత ్సరాలుగా రెండవ పంట రబీకి రైతులకు సాగునీరు ఇవ్వకుండా రైతులను నట్టెట ముంచిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే బుడ్డా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కడమలకాల్వ గ్రామంలో టిడిపి నాయకులు మద్దిగారి మధన్‌భూపాల్, మద్దిగారి బలరాముడు అధ్వర్యంలో బైరి ఓంకార్‌తో పాటు 30 గిరిజన కుటుంబాలు వైకాపాను వీడి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ తెలుగుగంగ ప్రధాన కాల్వ లైనింగ్‌పనుల పేరుతో గత నాలుగు సంవత ్సరాల నుంచి వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది మండలాల్లో రైతులు రెండోపంట వరి సాగుచేసుకోవడానికి నీరు ఇవ్వలేదనా ్నరు. ఎమ్మెల్యే సొంత స్వలాభం కోసమే లైనింగ్ పనులు చేస్తు కమిషన్లకు కక్కుర్తిపడి రైతులను నిండా ముంచారని ఎమ్మెల్యేపై బుడ్డా ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి ఉన్నని రోజులు రైతులకు రెండోపంటకు సాగునీరు అందించామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రైతాంగం బాగుపడుతుందని మన నీటిని కడపకు తరలించుకుపోయే పరిస్థితి రాదన్నారు. కడమలకాల్వ గ్రామంలో తమ ప్రభుత్వంలో రూ.80 లక్షల సిసి రోడ్లు, పొలం రహదారులకు కోటి రూపాయల రహదారులు వేసి రైతాంగానికి అండగా నిలిచామన్నారు. నారా చంద్రబాబు నాయుడు సూపర్-6 పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. మీని మేనిఫెస్టో ద్వారా అడబిడ్డ నిధి కింద కుటుంబంలో 18 సంవత ్సరాలు నిండి ఉండే నెలకు రూ.1500లు ఇస్తామని, మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, పొలం ఉన్న ప్రతిరైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థికసాయం ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాక తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు రూ. 3 వేలు నిరుదో ్యగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో తమ కార్యకర్తల జోలికి ఏవరైనా వస్తే రాబోయేది తమ ప్రభుత్వమే అని ఖచ్చితంగా మూల్యం చెలి ్లంచుకుంటారని లోకల్ నాయకులను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కంచర్ల తెలుగుయువత అధ్యక్షులు బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, వెంగళ్‌రెడ్డిపేట శ్రీనివాసులు, మనోహర్ చౌదరి, పిట్టం రామకృష్ణారెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, భరధ్వాజశర్మ, పుష్పరాజ్, మలి ్లఖార్జున, తాలరి శ్రీనివాసులు, నాగేశ్వర్‌రావు, ఎ బాలుడు, బైరెడ్డి సుబ్బారెడ్డి, వైవి సుబ్బారెడ్డి, యలగల తిరుపాలు, చాంద్‌బాష, చిన్నస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీజీ సిద్దాంతాలను అనుసరించండి

**- జాయింట్ కలెక్టరు టి.రాహుల్‌కుమార్‌రెడ్డి**

**నంద్యాల, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధిః** జాతిపిత మహాత్మగాంధీజీ సిద్దాంతాలను అనుసరించి ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలితో ఘనంగా నివాళ్లు అరి ్పంచారు. ఈసందర ్భంగా జేసి మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ సిద్దాంతాలను అనుసరిస్తు ఆయన చూపిన అహింస వాద మార్గంలో నడవాలని పిలుపునిచా ్చరు. స్వాతంత్ర్యసాధన కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయ వ ్యక్తి అని కొనియాడారు. స్వేచ్ఛావాయువులతో జాతి అభివృద్ధి చెందాలని మహాత్మగాంధీ చేసిన త్యాగాలను ప్రతిఒక్కరు మననం చేసుకోవాలని జేసి అన్నారు. అంతకు మహాత్మగాంధీ వర ్ధంతిని పురస్కరించుకొని రెండు నిమిషాల పాటు అందరు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య, ఏఓ శ్రీనివాసులు, అన్నిసెక్షన్ల సూపరింటెండెంట్‌లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ని కుయుక్తులు పన్నిన పత్తికొండలో..

# వైకాపా జెండా ఎగురవేస్తాం

**- పత్తికొండ వైఎస్సార్సీపికి అడ్డా...పత్తికొండను ఢీ కొట్టలేరు...**

**- పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**

2లో



**వెల్దుర్తి,జనవరి30,ప్రభాతవార్త :** ప్రతిపక్షపార్టీలైన తెదేపా ఎంతమందిని కలుపుకొని వచ్చిన ఎన్ని కుయుక్తులు పన్నిన పత్తికొండ నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురవేస్తామని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో రూ.82.40 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే శ్రీదేవి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్, అధికారులు, వైకాపా నాయకులతో కలిసి ప్రారంభించారు. పట్టణంలో రూ.43.60లక్షలతో నిర్మించిన సచివాలయం-2,రూ.20.80లక్షలతో నిర్మించిన డాక్టర్.వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్,రూ.18లక్షలతో నిర్మించిన గ్రంథాలయ నూతన భవనంను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా..

# రైతుల పక్షపాతి వైసీపీ ప్రభుత్వం..!

**- వైఎస్సార్ జలకళ రైతులకు వరంలాంటింది**

**- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

2లో

**బనగానపల్లె,జనవరి30,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెంతండా గ్రామంలో వైఎస్సా ర్ జలకళ పథకంను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుళరెడ్డిలు మంగళవారం ప్రారంభించారు.అనంతరం వైఎస్సా ర్ జలకళ ద్వారా లబ్దిపొందిన రైతు పొలంలో ప్రభుత్వం అందించిన ఉచిత మోటర్ పంప్ సెట్లను స్విచ్ ఆన్‌చేసి వారు ప్రారంభించారు.గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలను గజమాలతో సత్కరించి గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సా ర్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని,వైఎస్సా ర్ జలకళ రైతులకు వరంలాంటిదని ఆయన పేర్కొన్నారు.వైఎస్సా ర్ జలకళ పథకం ద్వారా ఉచితంగా బోర్లు వేయడమే కాకుండా విద్యుత్ సౌకర్యం కల్పించి ఉచిత మోటర్ పంప్‌సెట్లను అందించినటువంటి ఘనత ముఖ్యమంత్రి వైఎస్..



# పేదల సేవతోనే.. రాజకీయసేవకు రాజబాట..!

**నంద్యాల, జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణం అబిరుచి మదు పేరు తెలియని నాయకులు గాని పేదలు కాని ఉండరు . కులాలకు మతాలకు అతీతంగా సేవా చేస్తు అందరి వాడుగా పేరు సంపాదించారు. ముఖ్యంగా మన నంద్యాల పట్టణంలోని పేద ముస్లీంఅకు రంజాన్ బక్రీదు,లాంటి పండుగను అందరిలాగే పేదలు కూడా జరుగుకోవాలని దృడ సంకల్పముతో అయన ఏటా లక్షలు రూపాయలు వెచ్చి వారికి చీరులతో పాటు కిరాణా సరుకులను అందించ దము పరిపాటి అయింది,అలాగే దళిత క్రైస్తవుల పండుగల్లో ప్రదానమైనవి క్రిష్టమస్, ఈస్టరు పండుగలు వారికి కూడ చీరలతో పాటు వివిద వస్తువును అందించము జరుగుతుంది.అలాగే గోశాలు సందర్శించడము అక్కడ వాటి కోసం అయ్యే వ్యయాన్ని అందించడములో కూడా ముందుంటారు. అలాగే చర్చిలకు. మశీదులకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, మిగతా వస్తులను కూడా సహాయము ప్రతి ఏటా చేస్తునే ఉన్నారు.ఇలా పేదలకు సహాయం చేస్తునే రాజకీయంగా అందరికి తోడ్పాటు అందిస్తుంటారు అయన అందరి నాయకులకు చాలా సుపరిచి తుడుగాఉంటారు. ఇటీవల ఈయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తించి అమెరికన్ యూనిర్సిటీ ప్రపంచములో పేరు గాంచిన వైయంసిఎ ప్రపంచ నేషనల్ ఎస్సి కమీషన్ చైర్మన్ అబిరుచి మదుకు డాక్టరేట్ బిరుదును బహూకరి ంచారు. ముఖ్యంగా అయమన విద్యార్థి దశలోనే ఎబివిపిలో పని చేశాడు.అందుకే బిజేపి బావాలు అదికముగ అలవాటు అయ్యాయి. విద్యార్థి దశ అనంతరము అదిక బాగము తెలుగు దేశ నాయకులుతో సన్నిహిత సంబందాలు పెంచు కున్నారు. మాజీ ము ఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, లాంటి వ్యక్తులతో సన్నిహిత సంబం దాలు ఉన్నాయి.ఎబివిపిలో పని చేస్తునే 1990 అయోద్య కరసేవలో పాల్గొన్నారు. కేంద్ర గనేష్ సమితి సభ్యులుగా 16 సంవత్సరాలపాటు సమాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో 2019లో బిజేపి అగ్రనా యకుడు బిజేపి జాతీయ అద్యక్షులు నడ్డా సమక్షం లో బిజేపిలో చేరారు.ముఖ్యంగా రాకీయాలపై అవగాణ బాగా పెంచకున్నారు. ఇక్కడ ముస్లీంలు, దళిత క్రైస్తవులు ఈయనంటే ప్రాణాలై పనంగా పెట్టుతారు. నంద్యాల నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలపై అవగాణతో పాటు ఈయన



వెంట నడువడానికి అర్ధరాత్రి అయన జనము తండోపతండాలు కదలి వస్తారు అందుకు నిదర్శణము ఇటీవల జరిగిన రాష్ట్ర అద్యక్షులు పురందేశ్వరీ ర్యాలీ జరిగిన తీరే ఉదాహరణ. సామాజిక సేవాల డాక్టరేట్ పొందాడంటే ప్రజాసేవ చేయడానికి సరిఅయిన వ్యకి_్తఅటు బిజేపిపార్టి జాతీయ నాయకులు ఈయనకు ఇంచార్జితో పాటు అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించారు. దీనితో అయన కేవలము రెండు నెలల కాలంలోనే నియోజక వర్గంలో ఉన్న 271 బూత్ కన్వినర్లను ఏర్పాటు చేశారు. అలాగే అక్కడ బూత్‌లో ఉన్న ఓట్ల గురించి దొంగ ఓట్ల శాతము అలాగే మరణించిన వారి ఓట్టు ఉన్నాయి, అలాగే పక్క నియెజక వర్గానిచెందిన వారి ఓట్లు ఉన్నాయి అలాగే అక్కడ ఇక్కడ ఉన్నాయి అనే వాటిని ఈయన బూత్ కమిటిలతో నిత్యము వాకబు చేస్తు ముందుకు సాగుతున్నారు. అర్ధిక ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖర్చుకు వెనుకాడకుండా బిజేపి గెలిపే ప్రదాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. మొత్తం మీద ప్రదాన ప్రాంతీయ పార్టిలైన తెలుగు దేశం వైసిపి పార్టి నాయకులకు ధీటు ముందుకు సాగుతున్నారు. ఇక్కడ రెండు పార్టిలు కుమ్ము లాటతో బిజేపికి చాలా కలిసి రానుంది.దీనితో తోడు మదు వ్యూహాలతో అవతలి ప్రదానినా యకులు చిత్తు అవుతున్నారు. అన్ని పార్టిల ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు మదుకు టచ్‌లో ఉన్నారు. మొత్తం మీద ప్రత్యర్థులకు దడ పుట్టిస్తున్నారు. అందుకే బిజేపి అగ్రనాయులు అబిరుచిమదుపై నమ్మకముతో అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో దించారని అర్థము అవుతుంది.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**– తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్**

**ఆలూరు,జనవరి 30,ప్రభాతవార్త :** తెదేపా అధినేత,మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెదేపా జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు గ్రామ సమీపంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని ఆదరించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన కోరారు.

# గ్రామ పంచాయతీల్లో కనీస అవసరాలు తీర్చడానికి నిధులు లేవు..!

**– సర్పంచ్‌ల సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షుడు సుధాకర్**

**హొళగుంద,జనవరి 30,ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీల్లో కనీస అవసరాలు తీర్చడానికి నిధులు లేకుండ పోయాయని సర్పంచ్‌ల సంఘం ఆదోని డివిజన్ అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్ నందు సర్పంచ్‌ల సంఘం ఆద్వర్యంలో సర్పంచ్‌ల నిధులు విడుదలపై ఒకరోజు నిరాహార దీక్షను చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.14వేల కోట్లు అక్రమంగా దారి మళ్లించిందని గ్రామ పంచాయతీలను ఎటువంటి అభివృద్ధి లేకుండ కనీస అవసరాలు తీర్చేందుకు నిధులు లేకుండా పోయిందన్నారు. అలాగే గ్రామ పంచాయతీలకు ధీటుగా గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి సర్పంచ్‌లకు అధికారులు లేకుండా ఉత్సవ విగ్రహాలుగా చేసిందన్నారు. ఈ నిరాహార దీక్షకు జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు,గౌరు వెంకట్‌రెడ్డి,కోడుమూరు ఇంచార్జ్ ఆకెపోగు ప్రభాకర్ తదితరులు వచ్చి మద్దతు తెలపడం జరిగింది. రాబోవు రోజుల్లో అమరావతిలో పెద్దఎత్తున ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి,కోడుమూరు సర్పంచ్ సంఘం అధ్యక్షులు భాగ్యరత్న,వందవాగిలి సర్పంచ్ భర్త శేషన్న,కర్నూలు,నంద్యాల జిల్లాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# సాయి.. మా చంద్రబాబు స్థాయికి.. తగ్గ మాటలు మాట్లాడు..!

**(మొదటి పేజీ తరువాయి )** ఆయన బదిలీ కాకపోతే విషయం మీ ఇంట్లో వరకు వచ్చేదనేది కూడా ఆదోనికి తెలిసిన బహిరంగ విషయమేనన్నారు. ఓ ఐపిఎస్ అధికారి ఆదోనికి విధులు నిమిత్తం వస్తే గంటలోపే ఆయన్ని కూడా బదిలీ చేయించింది నువ్వు..నీ అధికార బలగం కాదా..మా తెలుగుదేశం సోదరుడు అగ్గిపిడుగు అయినటువంటి ఉమ్మి సలీం 36ఎకరాల భూమి నీ కొడుకు,కూతురుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నావని గత వారం రోజుల కిందట ఆధారాలతో సహ నిరూపిస్తే ఒక్క ప్రెస్ మీట్ కూడా ఎందుకు పెట్టలేకపోయావు చెప్పు మరి..ప్రెస్‌మీట్ నిర్వహించి ఆ భూమి నాది కాదని చెప్పగలవా..ఒకవేళ చెప్తే రిజిస్ట్రేషన్‌లో ఉన్న వారు ఎవరు అని మీడియా సోదరులే నిన్ను ప్రశ్నించేవారని అన్నారు. ఇలా చెప్పుకుంటూ వెళితే 20ఏళ్ల నీ రాజకీయ ప్రయాణంలో ఎంతమందిని దోచుకొని..దాచుకుని ఉంటావో..మీ కన్నా నాకే ఎక్కువగా తెలుసునన్నారు. పోనీలే అని నీ పాపాలే మాకు విజయాలుగా వస్తాయని ఊరుకుంటుంటే మా అధినాయకుడినే అంటావా నోరు జాగ్రత్త అన్నారు. నీ చిట్టా విప్పాననుకో మా వానర సైన్యం ధాటికి తట్టుకోలేవన్నారు. భీమిరెడ్డి అంటే మాకు చాలా గౌరవం ఉందని మీ నాన్న చెయ్యి పెట్టి అందరికి అందించే వ్యక్తి కానీ నువ్వు అలా కాదన్నారు. సరిగ్గా వందరోజులు ఆగు ప్రజలే నీకు తగిన బుద్ది చెబుతారన్నారు. నాలుగున్నరేళ్లుగా మీ అరాచకాలు ఆదోనిలో అన్నీ ఇన్నీ కాదు త్వరలో ఒక్కొక్కటిగా అన్నీ బయటకు తీస్తానని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పటి నుంచి ఒక లెక్క..మీనాక్షినాయుడు రాజకీయం ఏంటో ఆదోని వైకాపా క్యాడర్‌కు రుచి చూపిస్తానని హెచ్చరించారు. మాలో సీట్ల కోసం విభేదాలు ఉండొచ్చు కానీ మా అధినాయకుడు జోలికి వస్తే మాత్రం మేమందరం ఒక్కటిగా ఐక్యమై చెలరేగిపోతామని వచ్చే ఎన్నికల్లో ఆదోనిలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా వైకాపాకు గుణపాఠం చెప్పడానికి ప్రజలు,మా తెలుగు తమ్ముళ్లు సిద్దంగా ఉన్నారంటూ తెదేపా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో తెదేపా నాయకులు ఏసి శ్రీకాంత్‌రెడ్డి,తెదేపా నాయకులు ఉమ్మిసలీం,తెదేపా సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు,జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి భూపాల్‌చౌదరి,జిల్లా తెదేపా కార్యకర్త బుద్దారెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు అప్సర్ భాష,మాజీ ఎల్ఎల్‌సి చైర్మన్ బసాపురం రామస్వామి,బత్తిన కుబేర్‌నాథ్,తెదేపా నాయకులు గుంటప్ప,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి వైసీపీ ప్రభుత్వం..!

**(మొదటి పేజీ తరువాయి )** జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు.అంతేకాకుండా రైతులకు ప్రతి సంవత్సరం రైతుభరోసా పథకం ద్వారా రూ.13,500లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఏ సంవత్సరంలో పంట నష్టం జరిగిందో అదే సంవత్సరంలో రైతులకు పంట నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు.గతంలో రైతులు పంట బీమా సౌకర్యం కల్పించుకోవాలంటే రైతులే బీమాను కట్టుకునేవారని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పంట బీమా మొత్తం ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుందని తెలిపారు.అంతేకాకుండా నాణ్యమైన ఎరువులు,విత్తనాలు అందించాలనే సంకల్పంతో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎన్నో పథకాలు రైతులకు అందించడం జరిగిందని అలాంటి రైతు బిడ్డ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని అలాగే బనగానపల్లె నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా తాను మరోసారి పోటీ చేయడం జరుగుతుందని తనను కూడా ఆశీర్వదించాలని రైతులను,ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ.శివరామయ్య,డ్వాక్రా పీడీ రామచంద్రారెడ్డి,కర్నూలు పీడీ అమర్‌నాథ్‌రెడ్డి,డోన్ డివిజన్ డ్వామా ఏపీడీ శ్రీవిద్య,కుర్ని కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి,ఎంపిపి మానసవీన,మండల పరిషత్ ఉపాధ్య క్షురాలు మంగవరపు లక్ష్మిదేవి,చిన్నరాజుపాలెంతండా గ్రామ సర్పంచ్ లక్ష్మిబాయి,మాజీ ఎంపిటిసి పెద్దస్వామి నాయక్,వైసీపీ నాయకులు ఈశ్వర్‌నాయక్,ఉపసర్పంచ్ బాలనాయక్,రమేష్ నాయక్,సుబ్బనాయక్,శ్రీరామ్‌నాయక్,శంకర్‌నాయక్,సోమ్లా నాయక్, కమ్యూనిస్ట్ స్వామి,విద్యనాయక్,ఆటో మల్లు,మంగ్యా నాయక్,దేసింగినాయక్,మల్లారెడ్డి, బనగానపల్లె మండల వైసీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి,బండి బ్రహ్మానందరెడ్డి,నారాయణ,కృష్ణగిరి గ్రామ సర్పంచ్ చెన్నపురెడ్డి,పాపన్న,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ సచివాలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ని కుయుక్తులు పన్నిన పత్తికొండలో.. వైకాపా జెండా ఎగురవేస్తాం

**(మొదటి పేజీ తరువాయి )** ప్రారంభించారు.ఎమ్మెల్యే శ్రీదేవి వెల్దుర్తి_కి చేరుకోగానే మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు,అధికారులు,నాయకులు పూలు,బాణసంచాతో స్వాగతం పలికారు.జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్,కార్యదర్శి కె.ప్రకాష్,గ్రంథాలయాధికారిణి కవితబాయిలు ఎమ్మెల్యే శ్రీదేవికి పూలబొకెతో స్వాగతం పలికారు.అనంతరం సచివాలయం-2ను,విలేజ్‌కీ ్లనిక్‌ను ఎమ్మెల్యే పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం వైఎస్సార్సీపికి అడ్డా అని ఎన్ని పార్టీలను కలుపుకొని వచ్చిన పత్తికొండను ఢీ కొట్టలేరన్నారు. పత్తికొండలో వైకాపా జెండాను ఎగురవేస్తామన్నారు.రాష్ట్రంలో మరోసారి వైకాపా ప్రభంజనం వస్తుందని ముఖ్యమంత్రిగా జగనన్న మళ్లీ ప్రమాణస్వీకారం చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ మద్దూరు సుభాష్‌చంద్రబోస్,కార్యదర్శి కె.ప్రకాష్,సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం చైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,గ్రంథాలయ కమిటీ ఛైర్మెన్ తిరివీధి సాయిప్రసాద్,పి.ఆర్.డిఇ.శేషయ్య,ఏఇ సురేంద్రనాథరెడ్డి,ఇఒ నాగేశ్వరరావు, అధికారులు, గ్రంథాలయాధికారులు వెంకటేశ్వర్లు,కవితబాయి,ఎంపిటిసిలు దేవమ్మ,చిట్టెమ్మ,వైకాపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి మధుసూధన్‌రెడ్డి,ఆవుల వెంకటేశ్వర్లు, శ్రీరాంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి ,అశోక్‌కుమార్‌రెడ్డి, వెంకటనాయుడు, తెజేశ్వరరెడ్డి, జియస్.ఆరిఫ్, అనిల్‌రెడ్డి,నాగిరెడ్డి, రాజు,దేవరాజ్,హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

**కొత్తపల్లి,జనవరి30,ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష పేదలపాలిట వరం అని జెడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి,ఎంపీడీఓ మేరి అన్నారు.మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష రెండవవిడత కార్యక్రమాన్ని కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దీపానాగవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యభద్రత కల్పించేందుకు రాష్ట్రా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్యసురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నారన్నారు.గ్రామాలలోనే అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు.ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపు ద్వారా 421 మందికి ఆయా వ్యాధులకు వైద ్యం చేయించుకున్నారన్నారు.అదే విధంగా 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ భాషా,డాక్టర్ విజయేంద్ర,ఎంపీటీసీ సోమల స్రవంతి,సీహెచ్ఓ బాలక్రిష్ణ,వైద్యఆరోగ్య సిబ్బంది,పంచాయతి సెక్రటరి,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన మంచాలకట్ట విద్యార్థిని

**గడివేముల, జనవరి30, ప్రభాతవార్త;**



మండలంలోని మంచాలకట్ట గ్రామానికి చెందిన చాకలి వెంకటరమణ కుమార్తె చాకలి ప్రవళిక ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చాటింది. గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రవళిక 2023లో జాతీయస్థాయిలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక అయినట్లు హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థిని మాట్లాడుతూ మా పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన, అలాగే మా ఊరి ట్యూషనన్‌మాస్టర్‌ర రాఘవేంద్ర (రవీంద్రభారతి స్కూల్) నా విజయానికి కారణం అని చెప్పారు. ప్రవళికను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# పేదల ఆరోగ్యానికే జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగలమర్రి,జనవరి30,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమం ద్వారా పేదల ఆరోగా ్యనికి భరోసా వచ్చిందని సర్పంచ్ లక్ష్మిదేవి,వైసీపీ నాయకురాలు రాధమ్మలు తెలిపారు.మంగళవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలోని పాఠశాల వద్ద ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ సర ్జన్ నాయబ్ రసూల్,ఆర్థోపెడిక్ అదిరాజ్,వైద్యులు సుల్తానా,సౌజన్యలు తదితర డాక్టర్లు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.మెరుగైన వైద్యం కోసం కొందరిని ఉన్నత ఆసుపత్రులకు రెఫర్ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న,ఎంపిహెచ్‌వో వెంకటేశ్వర్లు,సీహెచ్‌వో ,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతిపితకు ఘననివాళి

**బేతంచెర్ల,జనవరి30,ప్రభాతవార్త:** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య ప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు మహమ్మద్ రఫి,ఇతర పాఠశాలల్లో,కళాశాలల్లో ఘనంగా నివాళుల ర్పించడం జరిగింది.స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం నందు వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోహన్‌రావు ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరి ్పంచారు.అలాగే స్థానిక ఓ ప్రైవేట్ కళాశాల నందు సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫి,కళాశాల సిబ్బంది,విద్యార్థులు,జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు నాగసురేంద్రతో కలిసి మహాత్మ గాంధీకి నివాళులర్పించడం జరిగింది.వీరితోపాటు సరస్వతి శిశుమందిర్ నందు వెంకటకృష్ణయ్య, విద్యార్థులు మహాత్మ గాంధీకి నివాళులరి ్పంచారు.ఈ సందర్భంగా ఆయా కార్య క్రమాల్లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ మహాత్మ గాంధీ స్వాతంత్ర్య సమరంలో అహింసే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించడంలో కీలక పాత్ర వహించారని వారన్నారు.నాటి అహింస విధానం నేడు ప్రపంచమంతా అవలంభించే విధంగా అడుగులు పడుతున్నాయని ఇందుకు మహాత ్మ గాంధీయే మార్గదర్శి అని వారన్నారు.ప్రతిఒక్కరు మహాత్మ గాంధీ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఆయా కార్యక్రమాల్లో వనిత క్లబ్ ఫౌండర్ విజయలక్ష్మి,వాసవి క్లబ్ అధ ్యక్షులు సుబ్బయ్య గుప్త,కార్యదర్శి వెంకటరమణ,మధుసురేంద్ర,సుభాషిణి,ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# సిలిండర్ పేలి గుడిసె దగ్ధం

**హొళగుంద,జనవరి 30,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో వంటగ్యాస్ సిలిండర్ పేలి గుడిసె దగ్ధమైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు రాఘవేంద్ర తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. రాఘవేంద్ర కుటుంబ సభ్యులు పొలం పనుల నిమిత్తం ఉదయం పొలానికి వెళ్లగా తన తల్లి టీ చేసుకోవడానికి గ్యాస్ స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు. దీంతో ఆమె కేకలు వేసుకుంటూ బయటకు పరుగులు తీయగా గుడిసె మొత్తం మంటలు వ్యాపించి దగ్ధమైనట్లు తెలిపారు. గుడిసెలో ఉన్న బీరువాలోని 2తులాల బంగారం,రూ.60వేల నగదు,4క్వింటాళ్ల బియ్యం,3క్వింటాళ్ల జొన్నలు,7క్వింటాళ్ల సజ్జలు,14సంచుల వడ్లు,సామాన్లు, దుస్తులు కాలి బూడిదైనట్లు తెలిపారు. దీంతో ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడి కన్నీటి పర్యాంతమైంది. దాదాపు రూ.4లక్షలు ఆస్తినష్టం జరిగినట్లు భాదితుడు తెలిపారు. సంఘటన స్థలాన్ని తహశీల్దార్ హుసేన్‌సాబ్ పరిశీలించి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూస్తామన్నారు.

# బాబు గురించి తెలుసుకుని మాట్లాడు సాయి..!



**ఆదోని,జనవరి 30,ప్రభాతవార్త :** అవినీతి ఆరోపణలు,భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్థాయిని మరచి టిడిపి అధినేత చంద్రబాబుపై ఆరోపణలు చేయడం తగదని ఆదోని టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్‌రెడ్డి,మాన్వి దేవేంద్రప్ప,రామచంద్రలు మండిపడ్డారు. మంగళవారం సిటీ ప్రెస్ కాంపౌండ్‌లో వారి కార్యాలయంలో బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి శుద్ది చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోనిలో జరుగుతున్న క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్,భూదందాలకు కేరాఫ్‌గా మారిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి వ్యవహారాలపై చంద్రబాబు పత్తికొండలో జరిగిన బహిరంగ సభలో లేవనెత్తడం వాస్తవమే అన్నారు. అవినీతి,ఆరోపణలు చేయడం లేదని నిరూపించాలని ఎమ్మెల్యే సవాల్ విసరడం దొంగే దొంగ..దొంగ..అన్నట్లు ఉందన్నారు. ఐపిఎస్ అధికారి ఆదోని డిఎస్పీగా భాద్యతలు తీసుకున్న మరుక్షణమే ఎందుకు మార్పించారని నిలదీశారు. గ్యాంబి ్లంగ్‌లో సుమారు రూ.1కోటి నగదు పట్టుకున్న అప్పటి త్రీటౌన్ సిఐ శ్రీరాములును అభినందించాల్సింది పోయి బదిలీ చేయించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. రోడ్డు బాగా లేదన్నందుకు ఆటోడ్రైవర్ రవిపై,అక్రమాలపై నిలదీసిన మహేష్ యాదవ్‌పై దాడి చేయించలేదా..ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మరో వందరోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి మిమ్మల్ని ఇంటికి పంపేరోజులు దగ్గరలో ఉన్నాయని గుర్తు చేశారు. పరిశ్రమలు,ప్యాక్టరీలతో కళకళలాడే ఆదోని ప్రస్తుతం పనులు లేక ఇక్కడ ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి బ్రతకాల్సిన ఆవశ్యకత మీ అసమర్థత వల్లనే ఏర్పడిందని దుయ్యబట్టారు. ఒక్క పరిశ్రమ నెలకొల్పారా..ఒక్కరికైనా ఉద్యోగం ఇప్పించారా..ఏముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతున్నారో మీ విజ్ఞ తకే వదిలేస్తున్నామన్నారు. మరోసారి నోరు జారితే తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే బాబుపై చేసిన విమర్శలకు నిరసనగా పాలాభిషేకం చేసి చిత్రపటాన్ని శుద్ది చేశామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు సోమశేఖర్‌రెడ్డి,షేక్షావలి,రాముడు, కారుమంచప్ప,గోవిందులు వున్నారు.

# సేంద్రియ వ్యవసాయంలో రాణించాలి

**ఆదోనిలీగల్, జనవరి30, ప్రభాతవార్త;** మాలపల్లి జీవదాయక వ్యవసాయ క్షేత్రంలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ఆదోని ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం వారి ప్రత్యేక శిబిరం మంగళవారం మాలపల్లి, రచ్చుమర్రి మీదుగా మాధవరం వరకు 13 కి.మీ. పాదయాత్ర చేసినట్లు క్షేత్రం డైరెక్టర్ డా.డేనియల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ పాదయాత్రను మాలపల్లి సర్పంచ్ సీతారామిరెడ్డి ప్రారంభించగా సేంద్రియ వ్యవసాయ ముఖ్య ఉద్దేశ్యంగా ఆయా గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సేంద్రియ వ్యవసాయం పట్ల కలిగే ప్రయోజనాలపై వివరించారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జొనాథన్ విక్లిఫ్, మాధవరం హైస్కూల్ టీచర్లు నీలకంఠం, సరిత, నాగరాజు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న గొప్పనేత గాంధీజీ ; అవోపా సభ్యులు



**ఆదోనిలీగల్, జనవరి30, ప్రభాతవార్త;** అహింసా మార్గంలో స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న గొప్పనేత జాతిపిత మహాత్మాగాంధీజీ అని ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా, కార్యదర్శి మిర్యాల శ్రీధర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అవోపా ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పార్కులోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. గాంధీజీ చేసిన త్యాగాలను, ఆశయాలను కొనియాడారు. ప్రజాసేవలో భాగంగా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని చిన్నారులకు, రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ప్రతిఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రఘు, రాజేష్, రాము, సనత్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి

**:-టిడిపి నాయకులు రాఘవేంద్రరెడ్డి**

**మాధవరం(మంత్రాలయం), జనవరి 30,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని రైతులందరూ సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలని టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న తమ స్వగృహంలో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆదోని ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విధ్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఏడు రోజులుగా రైతులకు విధ్యార్థులు కల్పిస్తున్న అవగాహనపై సంతృప్తి వ్యక్తం చేశారు.సేంద్రీయ వ్యవసాయం ప్రతిరైతుబాధ్యతగా గుర్తించాలన్నారు.కాబట్టి ప్రతిరైతు సేంద్రీయ వ్యవసాయం చేసి అధిక దిగుబుడులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జనార్దన్,సేంద్రీయ వ్యవసాయదారులు డానియల్ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా రవికుమార్ నియామకం

**ఆదోని,జనవరి 30,ప్రభాతవార్త :** ఆదోని సబ్ డివిజనల్ ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల రవికుమార్ నియమితులయ్యారు. ఎస్‌టి కోటాలో ఆదోని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ ఎరుకుల రవికుమార్‌కు అవకాశం కల్పించి నియమించడం జరిగింది. ఈ మేరకు మంగళవారం నియామక పత్రం అందచేశారు. ఈయన నియామకం పట్ల ఆదోని సబ్‌డివిజన్ పరిధిలో ఉన్న ఎరుకల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఆదోని సబ్‌డివిజన్ పరిధిలో ఎస్‌సి,ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా నియమితులైన ఎరుకల రవికుమార్ ఎస్‌సి,ఎస్‌టిల హక్కుల పరిరక్షణ కోసం వాటి అమలు కోసం కృషి చేయాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ చట్టం అమలు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎరుకల ప్రజానీకం తరపున ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.

# మహాత్మగాంధీకి ఘనంగా నివాళీలు అర్పించిన ఎస్‌డిపిఐ



**వెలుగోడు,జనవరి 30,ప్రభాతవార్త:** మహాత్మగాంధీ 76వ వర్ధంతి సంధర్భంగా మండల కేం ద్రంలోని గాంధీనగర్ గాంధ్ర విగ్రహానికి పూలమాలలు వేసి సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం నంద్యాల జిల్లా ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌బాష, శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు హుస్సేన్‌బాష మాట్లాడుతు సత్యమేవ జయతే నినాదంతో అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఐ నాయకులు ఆరీఫఫ్, మునీర్, సలీం, అబ్దుల్లాఖాన్, రఫీ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీకి ఘననివాళి

**బనగానపల్లె,జనవరి30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో మంగళవారం జాతిపిత మహాత్మ గాంధీ 76వ వర్ధంతి వేడుకలు పట్టణ ఆర్యవైశ్య సంఘం,యువజన సంఘం,మహిళా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీరామ వెంకటసుబ్రహ్మణ్యం,నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షురాలు గుండా సుప్రజ,మహిళా సంఘం అధ ్యక్షురాలు స్వర్ణలత,యువజన సంఘం అధ్యక్షులు గుండా మురళీధర్,వాసవి వనితక్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు.అనంతరం అక్కడ నుంచి ఊరేగింపుగా బయలుదేరి కొత్తబస్టాండ్ వద్ద డివైండర్ పై నూతనంగా ప్రతిష్ఠించిన గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం పెద్దలు గుండా శ్రీనివాసులు,గుండా రవికుమార్,నల్లగట్ల వెంకటేశ్వర్లు,నూకల విజయ్‌కుమార్,సుబ్బసత్యనారాయణ, కేతేపల్లి శివచంద్రయ్య,యాగంటి ఆలయ పాలక మండలి సభ్యులు బింగిమల్ల హనుమాన్‌కుమార్, పవన్‌కుమార్,చిరంజీవి,బచ్చు రమేష్,నల్లగట్ల శివయ్య,జక్కా సుబ్రహ్మణ్యం,గాంధీ విగ్రహ దాత ప్రసాద్,స్వర్ణలత,విజయ్‌కుమారి,శోభాదేవి,శశికళ,అపర్ణ,పెద్దఎత్తున ఆర్యవైశ ్యలు పాల్గొన్నారు.

# ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి



**బనగానపల్లె,జనవరి30,ప్రభాతవార్త:** గ్రామస్తులందరూ కలిసిమెలసి ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని నందివర్గం ఎస్ఐ పి.తిరుపాల్ గ్రామ ప్రజలకు సూచించారు.మంగళవారం ఎస్ఐ తిరుపాల్ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు.గ్రామస్థులు ఐకమత్యంగా ఉండి ఎటువంటి ఘర్షణలకు పాల్పడకుండా శాంతియుతంగా జీవించాలని ఆయన హితవు పలికారు.గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి సమాచార ఇవ్వాలన్నారు.గ్రామంలో ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తే అటువంటి వారి పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాక్టికల్స్ పేరుతో అక్రమాలకు పాల్పడే కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**నంద్యాల టెక్కె, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రాక్టికల్స్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడే నంద్యాల జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విచారణ జరిపి విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ.రఫీ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రఫీ మాట్లాడుతూ ఇంటర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 5వ తేది నుండి ప్రాక్టికల్స్ ప్రారంభమయ్యే నేపథ్యంలో విద్యార్థులనుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కల్లబొల్లి మాటలు చెప్పి ఒక్కో విద్యార్థి నుండి రూ.1500ల నుండి రూ.2వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వని విద్యార్థులను మానసికంగా, నైతికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా ఆర్ఐఓ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి ఆ కళాశాలలను సీజ్ చేయాలని లేనిపక్షంలో కళాశాలల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని రఫీ హెచ్చరించారు. ఈసమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు బాలాజీ, షాహిద్, రవితేజ, కళ్యాణ్, పవన్ కళ్యాణ్, కిరణ్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీసులకు సన్మానం

**పత్తికొండ,జనవరి 30,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మ గాంధీ వర్థంతి పురస్కరించుకుని కెపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో ఉత్తమ పోలీసు అధికారులను శాలు వా,పూలమాలతో సన్మానించి ట్రస్టు డైరీలు పంపిణీ చేశారు. డిఎస్పీ శ్రీనివాస్,సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,టౌన్ సిఐ మురళీ మోహన్,ఎస్ఐ మల్లికార్జున,తుగ్గలి ఎస్ఐ, కానిస్టేబుల్‌లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ రామ్మోహన్,సభ్యులు లక్ష్మినారాయణ,ఖాజాహుసేన్, మహబూబ్‌భాష,ప్రసాద్ పాల్గొన్నారు.

## మహత్మాగాంధీకి ఘన నివాళీలు అర్పిస్తున్న సిద్దార్థరెడ్డి



**నందికొట్కూరు,జనవరి 30,ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మగాంధీ 76వ వర్ధంతి పురస్కారించుకొని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు మహాత్మగాంధీ దేశ స్వాతంత్రం కోసం చేసిన పోరాటాన్ని, త్యాగాలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సు ధాకర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల వైకాపా మైనార్టీఎల్ రీజినల్ కోఆర్డీనేటర్ అబుబకర్, కౌన్సిలర్ వీరబొమ్మ రూపాదేవి, కో-ఆప్సన్ మెంబర్ శ్రీనువాసరెడ్డి, న్యాయవాది త్యనారా యణ, వైకాపా నాయకులు ఉస్మాన్‌బేగ్, చింతా విజ్జి, కిరణ్, రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు గ్రంధి కృష్ణమూర్తి, అల్వాల రాంమూర్తి, దిండు నాగేశ్వర్‌రావు, అల్వాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గాందీజీ బాటలో నడుద్దాం-అబిరుచిమదు



**నంద్యాల, హస్పటల్, జనవరి 30ప్రబాతవార్త :** మహాత్మా గాందీ వర్దంతిని పురస్కరించుని స్థానిక గాందీ చౌక్‌లో అయన విగ్రహానికి బిజేపి అసెంబ్లీ అభ్యర్థి అబిరుచి మదు పూలమాల వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్బముగా అయన మాట్లాడుతూ మహాత్మాగాందీజీ నడిచిన బాటలో అందరు నడువాలని కోరారు. అహింసే పరమానిదా ఎంచు కుని రవిఅస్తమించని బ్రిటీసు సామ్రా జ్యముపై తిరుగుబాటు చేశారని చెప్పా రు. ఈకార్యక్రమంలో ప్టణం అద్యక్షులు కశెట్టి చంద్రశేఖరు,. గంగాధర్, ఉపేంద్రారెడ్డి,లక్ష్మిరెడ్డి, చల్లమదు, మహిలా నాయకులరాలు స్వాతి అరుణ, మధుర,పద్మ, బిజేపి నాయకులు కార ్యకర్తఉ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు.. కానీ ఖచ్చితంగా గెలుస్తుంది



**నందికొట్కూరుటౌన్, జనవరి 30, ప్రభాతవార్త :** నిజం గెలవడానికి ఆలస్యం కావచ్చు కానీ, ఖచ్చితంగా నిజమే గెలుస్తుందని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబా బునాయుడుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఒక్కటైన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో వైసీపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలిం దన్నారు. చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న వైసీపీకి సుప్రీం తీర్పు ఒక చెంప పెట్టు అన్నారు. ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెడుతూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. సీఎం జగన్ తీరు నచ్చక ఇప్పటికే ఆ పార్టీ ఎంపీ, ఎంఎల్‌ఏలు వైసీపీకి గుడ్‌బై చెబుతున్నారన్నారు. అన్న క్యాంటిన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టిన ఘతన వైసీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ గత ఎన్నికల్లో జగన్ అభ్యర్థించడంతో ప్రజలు నమ్మి ఓటు వేశారని, కానీ జగన్ పాలనను చూసిన ప్రజలు తాము వైసీపీకి ఓటు వేసి ఎంత పొరబాటు చేశామని మథన పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గిరీశ్వరరెడ్డి, భాస్కరరెడ్డి, ముర్తుజావలి, మోహన్‌రెడ్డి, మద్దిలేటి, పాల్గొన్నారు.

## నేటి సమాజంలో విలువలకు ఊపిరిపోస్తూ దూసుకెళ్తున్న వార్త

**-పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,జనవరి30,ప్రభాతవార్త :** నేటి సమాజంలో విలు వలకు ఊపిరిపోస్తూ ప్రజాసేవలో తనదైన శైలిలో దూసుకె ళ్తున్న పత్రిక వార్త అని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.స్థానిక డాక్టర్.వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ నూతన కారా ్యలయంలో మంగళవారం తెలుగు జాతీ యదినపత్రిక వార్త 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వార్త దినపత్రిక నిజాలను నిర్భయంగా వ్రాస్తూ అందరి మన్ననలు పొందుతుందన్నారు.ప్రజ లకు ,ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సంక్షేమపథకాలను నిజమైన లబ్దిదారులకు చేర్చడంలో తమవంతు పాత్రను పోషిస్తూ ప్రజాసంక్షేమ పత్రికగా పేరొందుతుందన్నారు. సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవి రెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,జి.యస్.ఆరిఫ్,వార్త పాత్రికేయుడు అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



**కరూ ్నలు విద్య, జనవరి 30, ప్రభాతవార్త:** దోమల నివార ణకు ద్రావణం ఫాగింగ్ చేసి మురికి కాల ్వల్లో అపరిశుభ్ర తలతో దోమల సా ్థవనాలు అధికంగా ఉన్నవాటిని నివారిం చేందుకు ద్రావణం చల్లడంతోపాటు వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలని కర్నూలు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నగరూరు శమంతకమణి కోరారు. మంగళవారం కర్నూలు నగరంలోని 46వ వార్డు నరసింహారెడ్డి తమ నివాస ప్రాం తాల్లో దోమల నివారణకు ద్రావణం చల్లేవాటిని పరిశీలిస్తు ఈసందర్భంగా మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నగరూరు శమంతకమణి మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు దో మకాటు వల్ల డెంగ్యూ మలేరియా వంటి విషజ్వరాలు వస్తాయి కనుక వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# మున్సిపాల్టిలో అంతా రహస్యమేనా?



**నంద్యాల, జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల మున్సి పాల్టిలో ఏ పనులు చేసిన అంతా రహస్య జేసిపితో పనులు చెయ్యక పోయిన చేసినట్లు బిల్లు డ్రా చేశారనే అలాగే శానిటేషన్ వివారులు కూడా ఎక్కడ కనిపించవటా ఏమిట దేవా ఈ లీల అనే వాదనలు ఉన్నాయి వివరాలోకి వెళ్లితే నంద్యాల మున్సిపాల్టిలో అంతా దేవ రహస్యము అనే రీతిలో పనులు సాగుతున్నాయి., ఇక్కడ పనులు చేయాల్సిన అవరము లేదనే వాదనలు ఉన్నాయి. అపాత్యనికి అనిగా మనిగి ఉంటే చాలు అ బిల్లు యదావిదిగా వచేసా ్తయటా; ఏమిటి వింతతీ లీల దేవా అంటు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు.అక్కడ పనులు జరిగిన తీరు చెప్పమంటే అడిగిన వారిపై చిందులు వేస్తున్నారు. ముఖ్యంగా శానిటేషన్ ఎంత చేశారని ఎన్నిప వాహనాలు వాడారని అడిగితే సమాదానాలు ఉండవు.ఒక్కొక్క వాహనానికి ఖర్చు ఎంత ఎన్ని వాడారు అంటే వాటిని బదులు ఉండవు. గత కౌన్సిల్ సమావేశాల్లో రెండు ట్రాక్టర్లు కొనుగోలు విషయంలో అదికారులుపొంతనలేని సమాదానము చెప్పిన విషయం విదితమే ప్రశ్నించే వడారు లేక పోవడముతో శానిటేషన్‌లో వారు చెప్పిందే వేదము శాసనము అవుతుంది.అలాగే నంద్యాల మున్సిపాల్టిలోజేసిబి ఉ ంది. అసలు జేసిబి పని చేస్తుందా?లేదా ఒక వేల పని చేపస్తుంటే అదనముగా వేరో జేసిపిని బాడుగకు తీసుకుని పనులు చేశారా? చేసి ఉంటే ఎక్కడ చేశారో వివరాలు తెలుపుతారా? అంతా రహస్యంగా ఎందుకు పెట్టుకుంటున్నారు.గత కొంత కాలంగా నంద్యాల శానిటేషన్ పరిస్థితి చాలా దయనీయంగా మారింది.దీనితో సిబ్బంది సరిపోలేదని 60మందిని తీసుకున్న విషయం తెలిసింది.వారితో కాల్వల్లో పూడికలు తీస్తు వున్నారు.కాని కొన్ని వీదుల్లో జేసిపిని ఉపయోగిస్తున్నారు. కాని అదనముగా కొన్నివీదుల్లో జేసిపిలతో పని చేయకున్నా పని చేసినట్లు బిల్లు డ్రా చేశారనే అరోపనలు ఉన్నాయి?ఇలా రూ కోటి వరకు డ్రా చేశారనే అరోపనలు వినిపిస్తున్నాయి. ఏడాది కాలంగా శానిటేషన్ విషయంలో ఎంత మంది సిబ్బంది ఎన్ని జేసిపిలు వాడారో తెలుపాలనే వాదనలు ఉన్నాయి.జేసిపి ఎంత డీజల్ వాడారు?అనే ప్రశ్నలకు సమాదానము లేదు. దీనికి అంతటికి ఒక కాంట్రాక్టరు కీలక పాత్ర పోషిస్తున్నాడనే గుస గసలు వినిపిస్తున్నాయి.చేయ్యని పనులకు బిల్లు ఎలా డ్రా చేశారనే ఒక వేల పనులు చేసి ఉంటే వాటిని ఎందుకు గోప్యముగా ఉంచుతున్నారే ప్రశ్నలు తలెత్తు తున్నాయి వాటికి నేడు జరిగే కౌన్సిల్‌లో సమాదానము దోరుకుతుందా? చూద్దాం

## బడుగులను బకరాలను చేసిన జగన్ - బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాల వారిని ఎన్నికలకు ముందు నమ్మించి లబ్ధిపొందిన తరువాత వారిని టార్గెట్‌గా పెట్టుకొని బకరాలను చేస్తున్నారని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు అరోపించారు. మంగళవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఇంచార్జి అకేపోగు ప్రభాకర్, లీగల్‌సెల్ అధ్యక్షులు కెఇ జగదీష్, టిఎన్‌టియుసి అశోక్‌కుమార్‌లతో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర మం త్రి గుమ్మనూరు జయరాం గతంలో టిడిపిలో ఉన్న సమయంలో జడ్పీటిసి సభ్యునిగా మంచి పేరు గడించారని ఎలాంటి అరోపణలు అవినీతి అక్రమాలకు పాల్పడకుండా పనిచేశారు. అయితే వారు టిడిపిని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్న తరువాత వారి అధినాయకుడు జగన్ సూచనల మేరకు పనిచేస్తునందున వారి అలోచన విధానంలో మార్పువచ్చిందని వారు చెప్పినట్లు నడుచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అవినీతిలో కూరుకుపోయారని ఈరోజు జగన్‌గారికి తన అవినీతిలో వాట ముట్టజెప్పనందుకే దూరం పెట్టారన్నారు. ఎంతో మంది బిసి, ఎస్సీ పేద బడుగవర్గాల వారు భూములిస్తే తమ కుటుంబాల వారికి ఉద్యోగాలు వస్తాయని ధారదత్తం చేస్తే అక్కడ ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పకుండా కనీసం పునాదిరాయి కూడ వేయలేదన్నారు. ముఖ్యమంత్రి ప్రస్తుతం ప్రక్షాళన, స్థానమార్పిడి చేస్తున్న 12 మంది మంత్రుల్లో 9 మంది బడుగులు 9 మంది ఉన్నారనా ్నరు. వారి సామాజిక వర్గం వారు ఎన్ని తప్పులు చేసినా ముఖ్యమంత్రికి కనపడవా ఇదేనా వారికి బడుగుల పట్ల ఉన్న ప్రేమ అని నిలదీశారు.బిసిలకు రిజర్వేషన్లు కుదించి సుమారు 16,800 మంది స్థానిక పదవులకు దూరం చేశారన్నారు. ఎస్సీలకు చెందిన 27 రకాల స్కీమ్‌లను రద్దుచేసిన ఘనుడు జగన్ అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌బట్, డి జేమ్స్, సత్రం రామకృష్ణుడు, ఎస్ అబ్బాస్, ముంతాజ్, పేరపోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు పట్టణంలో దద్దరిలిన జయహో బిసి

**- తెలుగుదేశం పార్టీతోనే బిసిల అభివృద్ధి - మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**వెలుగోడు జనవరి 30, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో బిసిల అభివృద్ధి కొనసాగుతుందని నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వెలుగోడు పట్టణంలో జరిగిన జయహో బిసి కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరళి వచ్చారు. ముందుగా వెలుగోడు పట్టణంలో వెలసిన రోహాఖాబి దర్గలో ప్రత్యేక ప్రార్థనాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్ద పీఠ వేస్తున్నారని వివరించారు. 2024 సంవత్సరంలో జరగబోయో ఎన్నికల్లో నియోజకవర్గంట తెలుగుదేశం పార్టీని అత్యదికంగా గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలో జయహో బిసి కార్యక్రమాని విజయవంతం చేసేందుకు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి సైకోపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరులు మహిళల జీవితాలతో చలగాటం ఆడుతూ పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదు అవుతున్న అలాంటి వారిని వెంటా తిప్పుకోని తిరుగుతున్న ఎంఎల్‌ఏ రాజకీయం నియోజకవర్గంలో ఎలా ఉందో చూడండి అని ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డె తిరుపాలుబాబు, చాకలి శ్రీరాములు, జిల్లెల శ్రీరాములు, మహనంది, శివప్రసాద్, మండల అధ్యక్షులు అన్నరపు శేషిరెడ్డి, మాజీ సర్పంచ్ కలం, మాజీఎంపిపి ఎల్లాల కృష్ణుడు, డాక్టర్ జాకీర్, పట్టణ అధ్యక్షులు ఖలీల్, దర్మారెడ్డి, రఘుస్వామి రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## అదుపుతప్పి ద్విచక్రవాహనం బోల్తా

**- యువకుడికి తీవ్ర గాయాలు**

**బేతంచెర్ల,జనవరి30,ప్రభాతవార్త:** పట్టణం నుండి కర్నూలు వెల్లు రహదారిలోని అయ్యలచెరువులో మంగళవారం అదుపుతప్పి ద్విచక్రవాహనం బోల్తా పడడంతో కొత్త అజయ్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.పని నిమిత్తం ద్విచక్రవాహనం పై వెలుతుండగా అదుపుతప్పడంతో బోల్తా పడింది.దీంతో ముఖం,ఇతర శరీర భాగాల పై తీవ్ర గాయాలయ్యాయి.పరిస్థితి తీవ్రంగా ఉండడంతో చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు.

## వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండాలి



**కర్నూలు అర్బన్, జనవరి 30, ప్రభా తవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వివిధ విభాగాల హెచ్‌ఓ డిలతో ఆరోగ్యశ్రీ, ఈహాస్పట ల్‌లపై సమీక్ష నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరిం టెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. అన్నివిభాగాల్లో ఆరోగ్యశ్రీలో ప్రతివా రం ఇచ్చే కార్డియోథొరాసిక్, పల్మనా లజీ, పీడియాట్రిక్, ఆర్థో ప్లాస్టిక్ సర్జరీ టార్గెట్లను బాగా చేశారని అయా విభాగాల హెచ్‌ఓడిలను అభినందించారు. ఆసుపత్రిలోని పలు విభాగలలో ఆరోగ్యశ్రీ రిజెక్టు అయిన కేసుల గురించి ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ కేసెస్ రిజెక్టున కాకుండా చూసుకోవాలని సంబంధిత హెచ్‌ఓడిలను అదేశించారు. అరుదైన శస్త్ర చికిత్సలు చేసినందుకు పలువురు హెచ్‌ఓడిలను (నెఫ్రాలజీ)డా.అనంత్ (యురాలజి), డా.సీతారామయ్య (అనస్తీసియా)డా.విశాల (జనరల్ సర్జరీ), డా.రామ్ బాలాజీ నాయక్, డా.మోహన్ శశాంక్ శాలువలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. అన్ని విభాగాలలో వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో ఉండాలని సంబంధించిన హెచ్‌ఓడిలకు అదేశించారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీహరి, ఆసుపత్రి సిఎస్ఆర్ఎం డా.వెంకటేశ్వర్‌రావు, హెచ్‌ఓడిలు డా.రాధరా ణి, డా.ఇక్బాల్ వుశేని, డా.శ్రీనివాసులు, ఆర్ఎంఓ డా.వెంకట రమణ, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,జనవరి30,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట రాంభూపాల్‌నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మంగళవారం భూమి పూజ నిర్వహించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కాలనీవాసులు పెద్దఎత్తున పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కాలనీవాసుల కోరిక మేరకు శ్రీ అభయాంజనేయస్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కాలనీవాసులకు హామీ ఇచ్చారు.అలాగే కాలనీలో సీసీ రోడ్లు,కుళాయి కనెక్షన్లతోపాటు అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని కాలనీలో మరేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం చేస్తామని కాలనీవాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు అంబటి రవికుమార్‌రెడ్డి,సహకార పరపతిసంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,ఎంపిటిసి సుబ్బయ్య,ఈసారి ఎల్లయ్య,పోలూరు కృష్ణ,కుమార్,రాంభూపాల్‌నగర్ కాలనీ వైసీపీ నాయకులు దేవరకొండ రమేష్,పెనుగొండ శ్రీరాములు,పెనుగొండ రామదాసు,కోనేటి సుబ్బరాయుడు,కలింగిరి రామాంజనేయులు,వెంకటప్ప,బాదుల్లా, బాలరాజు,నాగేష్,శేఖర్,మద్దిలేటి,నాగరాజు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - ఎంపిపి బుగ్గన



**బేతంచెర్ల,జనవరి30,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం,విద్య,రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.మంగళ వారం మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చొరవతో నిర్మించిన సచివాలయం,రైతు భరోసా కేంద్రం,హెల్త్‌క్లినిక్ సెంటర్,ఓవర్‌హెడ్ ట్యాంక్, మండ్ల వానివ ల్లెలోని ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను ఆర్థిక మంత్రి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి,రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ యుగంధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిఒక్కటి పేద ప్రజల కోసమే ప్రభుత్వం పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.వారితోపాటు మాజీ సర్పంచ్ ప్రసాదరెడ్డి,నాయకులు కృష్ణారెడ్డి,గోపాల్‌రెడ్డి,మౌలాలి,చిన్నస్వామిరెడ్డి,పెద్దస్వామిరెడ్డి,బాలస్వామి పలువురు పాల్గొన్నారు.

# మ్యానువల్ పట్టాలతో జగనన్న కాలనీ

**:- తహశీల్దార్‌కు చేయి తడిపితే మ్యానువల్ పట్టాలు ఎన్నైనా జగనన్న కాలనీలో పుడతాయి..**

**:- జగనన్న కాలనీ లేఔట్లలో మ్యానువల్ పట్టాలు ఎలా వచ్చాయి..**

**పత్తికొండ,జనవరి 30,ప్రభాతవార్త :** పట్టణం సమీపంలోఉన్న స.నం 150/1-151/2స.నం 10ఎకరాల,4ఎకరాలలో జగనన్న కాలనీలో చిన్నహుల్తి పరిధిలో ఉన్న రెవెన్యూ సర్వేనంబర్లు జగనన్న లేఔట్‌లలో 448ప్లాట్లు లేఔట్ లబ్దిదారులకు కేటాయించినప్పటికీ అదనంగా మ్యానువల్ పట్టాలు ఈ లేఔట్ నందు వచ్చాయి. వీటన్నింటికీ కారణమైన తహశీల్దార్ లబ్దిదారులు తమకు కేటాయించిన స్థలాలలో నిర్మాణాలు చేపట్టినప్పటికీ వారికి అడ్డంగా రస్తాల్లో కూడా మ్యానువల్ పట్టాలు పొందిన వారు దౌర్జన్యంగా ఇళ్లకు అడ్డంగా నిర్మాణం చేపట్టారు. మ్యానువల్ పట్టాలు కూడా 17-10-2022న పుట్టిన పట్టానంబర్ 37ఏ ఈ పట్టా ఈ ఏడాదిలో ఎలా పుట్టించారు తహశీల్దార్‌కు చేతులు తడిపిన తర్వాతనే ఇలాంటి పట్టాలు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చాయి. జగనన్న ప్లాట్‌లో ఇలాంటి మ్యానువల్ పట్టాలు పొంది జగనన్న లబ్దిదారులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. ఇదిలా ఉండగా జగనన్న పట్టాల విషయంలో పత్తికొండ పట్టణంలో ఉన్న కాలనీలో 130/2స.నం కూడా ఒకే ఇంటిలోనే మూడు పట్టాలు పుట్టడమే కాకుండ చనిపోయిన వ్యక్తులకు కూడా పట్టాలు పుట్టాయని లబ్దిదారులు వాపోతున్నారు. స్థానికులకు ఇవ్వకుండ గ్రామీణ ప్రాంతాల వారికి మద్దికెర, తుగ్గలి పత్తికొండ పట్టణంలో జగనన్న లేఔట్లలో విచ్చలవిడిగా పట్టాలు పుట్టించుకుని అక్రమంగా కడుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ హెడ్ క్వార్టర్‌లో ఉన్న అధికారి కూడా జగనన్న కాలనీవైపు కన్నెత్తి చూడకపోవడం ఎంత దారుణమన్నారు. రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తే ఎన్ని పట్టాలైనా పెట్టుకోవచ్చా




అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ తహశీల్దార్ ఇంచార్జ్ పేర్లతో వచ్చిన తర్వాత అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానిక రెవెన్యూ సిబ్బందితో పనిచేస్తే వారిని తొత్తులుగా తయారు చేసుకుని ఆయన ఎలాంటివైనా దోచుకోవచ్చని ప్రజలు గుసగుసలాడుతూన్నరు. కింద సిబ్బంది ఆయన భూములు కబ్జాలు పట్టాలు విచ్చలవిడిగా చేస్తున్నా పై అధికారులు మాత్రం ఆయనపై చర్యలు తీసుకోకపోవడం అంతర్యం ఏమిటని ప్రజలకు నష్టం వాటిల్లినా లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తహశీల్దార్‌పైన పూర్తిగా సమగ్ర విచారణ చేపట్టి మ్యానువల్ పట్టాలపైన సమగ్ర విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని నిజమైన లబ్దిదారులు విన్నవించుకుంటున్నారు. జగనన్న కాలనీ ఏర్పాటు చేయడం కోసం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడితే ఈ తహశీల్దార్ తూట్లు పొడుస్తున్నారని పలువురు మండిపడుతున్నారు.